بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hadhrat Khalifatul Masih V 24.05.2019 (Telugu)**

# ఖిలాఫత్ శుభముతో సరియైన ప్రయోజనము పొందాలంటే తమ ప్రార్ధనలను రక్షించుకోవడం అనివార్యమైనట్లే, ప్రాపంచిక కోరికల అన్యారాధన నుండి కూడ దూరముండుట తప్పనిసరి, వర్తమాన ఖలీఫా సంపూర్ణ విధేయత కూడ ముఖ్యమే, లేనిచో అవిధేయులలో చేరిపోవుదురు

హజ్రత్ అమీరుల్ మునినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 24.05.2019 తేదీన - మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌చ టిల్ఫోర్డ్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఈ క్రింది సూక్తులను పఠించిరి.

اِنَّمَا کَانَ قَوۡلَ الۡمُؤۡمِنِیۡنَ اِذَا دُعُوۡۤا اِلَی اللّٰہِ وَرَسُوۡلِہٖ لِیَحۡکُمَ بَیۡنَہُمۡ اَنۡ یَّقُوۡلُوۡا سَمِعۡنَا وَاَطَعۡنَا ؕ وَاُولٰٓئِکَ ہُمُ الۡمُفۡلِحُوۡنَ ○ وَمَنۡ یُّطِعِ اللّٰہَ وَرَسُوۡلَہٗ وَیَخۡشَ اللّٰہَ وَیَتَّقۡہِ فَاُولٰٓئِکَ ہُمُ الۡفَآئِزُوۡنَ ○ وَاَقۡسَمُوۡا بِاللّٰہِ جَہۡدَ اَیۡمَانِہِمۡ لَئِنۡ اَمَرۡتَہُمۡ لَیَخۡرُجُنَّ ؕ قُلۡ لَّا تُقۡسِمُوۡا ۚ طَاعَۃٌ مَّعۡرُوۡفَۃٌ ؕ اِنَّ اللّٰہَ خَبِیۡرٌۢ بِمَا تَعۡمَلُوۡنَ ○ قُلۡ اَطِیۡعُوا اللّٰہَ وَاَطِیۡعُوا الرَّسُوۡلَ ۚ فَاِنۡ تَوَلَّوۡا فَاِنَّمَا عَلَیۡہِ مَا حُمِّلَ وَعَلَیۡکُمۡ مَّا حُمِّلۡتُمۡ ؕ وَاِنۡ تُطِیۡعُوۡہُ تَہۡتَدُوۡا ؕ وَمَا عَلَی الرَّسُوۡلِ اِلَّا الۡبَلٰغُ الۡمُبِیۡنُ ○ وَعَدَ اللّٰہُ الَّذِیۡنَ اٰمَنُوۡا مِنۡکُمۡ وَعَمِلُوا الصّٰلِحٰتِ لَیَسۡتَخۡلِفَنَّہُمۡ فِی الۡاَرۡضِ کَمَا اسۡتَخۡلَفَ الَّذِیۡنَ مِنۡ قَبۡلِہِمۡ ۪ وَلَیُمَکِّنَنَّ لَہُمۡ دِیۡنَہُمُ الَّذِی ارۡتَضٰی لَہُمۡ وَلَیُبَدِّلَنَّہُمۡ مِّنۡۢ بَعۡدِ خَوۡفِہِمۡ اَمۡنًا ؕ یَعۡبُدُوۡنَنِیۡ لَا یُشۡرِکُوۡنَ بِیۡ شَیۡئًا ؕ وَمَنۡ کَفَرَ بَعۡدَ ذٰلِکَ فَاُولٰٓئِکَ ہُمُ الۡفٰسِقُوۡنَ ○ وَاَقِیۡمُوا الصَّلٰوۃَ وَاٰتُوا الزَّکٰوۃَ وَاَطِیۡعُوا الرَّسُوۡلَ لَعَلَّکُمۡ تُرۡحَمُوۡنَ ○ لَا تَحۡسَبَنَّ الَّذِیۡنَ کَفَرُوۡا مُعۡجِزِیۡنَ فِی الۡاَرۡضِ ۚ وَمَاۡوٰىہُمُ النَّارُ ؕ وَلَبِئۡسَ الۡمَصِیۡرُ ○

(అన్నూర్:52-58)

హుజూరె అన్వర్ ఇట్లనిరి. నేను నూర్ అధ్యాయములోని సూక్తులను పఠించినాను. ఖిలాఫత్ వ్యవస్థ కొనసాగింతునని అల్లాహ్ తఆలా విశ్వాసులతో చేసిన వాగ్దానము గల ఖిలాఫత్ సూక్తి కంటే ముందటి సూక్తులు, తరువాతి సూక్తులు కూడ ఇందులో వున్నవి. అల్లాహ్ తఆలా, అతని ప్రవక్త విధేయత వహించవలెనని, ఆదేశములను పాటించాలని ఈ సూక్తులలో సూచించబడెను. ఇలా జరిగినచో అల్లాహ్ తఆలా ఖిలాఫత్ వరము ప్రసాదించు వాగ్దానము పూర్తి చేయును. అల్లాహ్ తఆలా భయ స్థితిని శాంతి స్థితిగా మార్చి వేయును. శత్రువులకు తగిన గుణపాఠం చెప్పును. ఈ సూక్తుల అనువాదమిట్లు గలదు.

అనగా విశ్వాసుల మధ్య తీర్పు చేయుటకు అల్లాహ్, అతని ప్రవక్త వైపు పిలువబడినపుడు వారి సమాధానము కేవలము మేము వింటిమి, విధేయులైతిమి యుండును. వీరే విజయము పొందువారు. అల్లాహ్ అతని ప్రకవ్తకు విధేయులై అల్లాహ్‌కు భయపడి, అతని ధర్మ మార్గమును అవలంభించు వారే విజయము పొందువారు. నీవు వారిని ఆదేశించినచో వారు తప్పక బయలు దేరుదురని వారు అల్లాహ్ ధృడప్రమాణములు చేసిరి, నీవు ఇట్లనుము. ప్రమాణములు చేయకుము, శాసనానుసారము విధేయులగుము, నిశ్చయముగా మీరు చేయునదంతయు అల్లాహ్ సదా ఎరుగును. ఇట్లనుము. అల్లాహ్‌కు విధేయులగుము. మీరు తిరోహితులైనచో అతనిపై వేయబడిన బాధ్యత మాత్రముండును. మీపై వేయబడిన బాధ్యత మీకు కూడ యుండును. మీరతనికి విధేయులైనచో మార్గదర్శనము పొందెదరు. ప్రవక్తపై స్పష్టముగా చేసి సందేశమందించుట తప్ప మరే బాధ్యత లేదు.

మీలో విశ్వాసమునవలంభించి సత్కర్మలు చేయువారితో అల్లాహ్ ఇట్లు ధృడ వాగ్దానము చేసియున్నాడు. వారికి పూర్వమున్న వారిలో నుండి ఉత్తరాధికారులుగా (ఖలీఫా) చేసినట్లు వారిని తప్పక భూమిపై అతడు ఉత్తరాధికారులుగా చేయును. వారి కొరకు అల్లాహ్ వారి ధర్మముగా ఎన్నుకొనిన దానికి తప్పక వైభవము నొసంగెను.

వారి భయస్థితి తరువాత తప్పక వారిని శాంతియుత స్థితిలో మార్చివేయును. వారు నన్ను ఆరాధింతురు. నాతో ఎవడిని భాగస్వామిగా చేయరు. దీని తరువాత కూడ ఎవడేని కృతఘ్నుత తెలిపినచో వీరే అవిధేయత తెలుపువారు. ప్రార్థన (నమాజ్)ను స్థాపించుము, దానము (జకాత్) చెల్లించుము. మీరు అనుగ్రహించుబడుటకు ప్రవక్తకు విధేయులగుము. అవిశ్వాసము నవలంభించువారు విశ్వాసులకు భూమిపై అసమర్థులుగా చేయుచు, తిరుగుదురని ఎన్నటికి అనుమానించకుము. వారి నివాసము నరకము. చాలా దుష్టమైన నివాసము.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ప్రతి విషయమును అల్లాహ్ తఆలా స్పష్టంగా వివరించెను. మీరు విశ్వాసులని వేయ్యి సార్లు ప్రకటించినను ప్రతి పరీక్షలో, ప్రతి ఆపదలో నిలకడగా వుంటూ అల్లాహ్ తఆలా, అతని ప్రవక్త ఆదేశములను సంతోషంగా, సంపూర్ణ నమ్మకముతో పాటించనంత వరకు మీకు సఫలము లభించదు. కావున నిజమైన సఫలము పొందుటకు, విజయులగుటకు అల్లాహ్ తఆలా, అతని ప్రవక్త ఆదేశముల పట్ల విధేయత ఎంతో ముఖ్యము. మనము ఆత్మ పరిశీలన చేసుకున్నచో అధికంగా మనము ఆశించినంత విధేయత ప్రమాణములు లేవని తెలియును. ఈ సూక్తులలో విధేయత ఇన్ని సార్లు రావడానికి కారణం ఖిలాఫత్ కొనసాగించు వాగ్దానమునకు విధేయతకు గట్టి సంబంధము గలదు. సారాంశమేమనగా ఖిలాఫత్ వ్యవస్థ కూడ అల్లాహ్ తఆలా, అతని ప్రవక్త ఆదేశములు, వ్యవస్థలో ఒక భాగమే. కనుక ఖిలాఫత్ విషయములను పాటించుట కూడ అల్లాహ్ తఆలా ఆదేశములలోని ఒక ఆదేశము. ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. నేను నియమించిన నాయకుని విధేయత వహించినవారు నా విధేయత వహించిరి. నా విధేయత వహించిన వారు అల్లాహ్ తఆలా విధేయత వహించిరి. వర్తమాన ఖలీఫా విధేయత ఒక సాధారణ నాయకుని విధేయత కంటే చాలా గొప్పది.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. కొందరు సదర్లు జూన్‌లో తమ కాల పరిమితి ముగియక ముందే విధులు నిర్వహించడం వదిలిపెట్టినారని నాకు తెలిసినది. మేము శాశ్వతంగా హెూదాదారులుగా వుండాలని వీరు పని చేయుచుండిరా. ఇటువంటి భావన ధార్మిక విషయములో అవినీతి అనబడును. ఇదొక తిరుగు బాటు ఆలోచన. తమను తాము ఖిలాఫత్ పరిధి నుండి బహిష్కరించుకున్నట్లే అగును. ఎందుకనగా ఇప్పుడు వర్తమాన ఖలీఫా ఒక క్రొత్త నిబంధనను ఆమోదించెను. అనగా సదర్ అత్యధిక కాలపరిమితి ఆరు సంవత్సరములు నిర్ణయించబడెను. కావున మేము కూడ ఇక పూర్తి శ్రమతో పని చేయము. మనస్ఫూర్తిగా నిష్టాపరతతో పని చేయవలెను. అల్లాహ్ తఆలాతో భయపడవలెను. ఒక సారి ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు బైఅత్ ప్రతిజ్ఞ చేయించిరి. మాకు ఇష్టమున్నా లేక పోయినా మేము వింటాము, విధేయత వహిస్తాము. ఇంకా వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. అల్లాహ్ తఆలా విధేయత వహించని వ్యక్తి తన వద్ద ఎలాంటి నిదర్శనము, సాకు లేని స్థితిలో ప్రళయ దినమున అల్లాహ్ తఆలాతో భేటి అగును. వర్తమాన ఇమామ్ బైఅత్ చేయకుండా మరణించిన వ్యక్తి మూర్ఖత్వము, దుర్మార్గ మరణమునకు గురగును. వర్తమాన ఇమామ్ బైఅత్ చేసినందున మనము అదృష్టవంతులము. కావున మనము మూర్ఖులలో చేరలేదు. స్వీకరించిన తర్వాత కర్మలు మూర్ఖుల వలె వున్నచో ఆచరణాత్మకంగా మనము ఈ బైఅత్ నుండి బయటికి పోయినవారమగుదుము. తద్వారా అల్లాహ్ తఆలా, అతని ప్రవక్త విధేయత నుండి కూడ దూరమై పోవుదుము. బైఅత్ తర్వాత తమ భావాలను సన్మార్గములో వుంచుకొనుట, సంపూర్ణ విధేయతలో ఆదర్శవంతులుగా నిలబడ వలసిన అవసరమున్నది.

హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి. అల్లాహ్ తఆలా రాజీ అగుటకు సహృదయముతో ప్రతి ఆదేశమును పాటించండి. బైఅత్ చేసిన తర్వాత గత జీవితము పూర్తిగా మారిపోయినదని శత్రువు కూడ తెలుసుకొనుగాక! వాఙ్మయములలో నిజమైన సాక్ష్యము చెప్పండి. ఈ సంస్థలో చేరినవారు పూర్తి ధైర్యము, సదుద్దేశముతో సన్మార్గమును అవలంభించవలెను.

అల్లాహ్ తఆలా ఇట్లనెను. నీవు ఆదేశించినచో మేము ఇలా చేస్తాము, అలా చేస్తామని వీరు గట్టిగా ప్రమాణములు చేస్తారు. కాని ఆదేశించినప్పుడు పాటించరు. అందుకే మీరు ఎక్కువ ప్రమాణములు చేయకుము, పెద్ద పెద్ద వాగ్దానములు చేయకుమని అల్లాహ్ తఆలా సూచించెను. సాధారణంగా విధేయత అనబడే విధేయతను మీరు సరియైన పద్ధతిలో వహించినచో మీరు ఆదేశమును పాటించినారని మేము నమ్మెదము. లేనిచో కేవలం నోటి

మాటలే అగును. అల్లాహ్ తఆలాకు మీ కర్మలు తెలుసు. మీ మనసులోని మాటలు కూడ అతనికి తెలుసు. సాధారణ విధేయత ఏమనగా అల్లాహ్ తఆలా హక్కులు చెల్లించండి, అతని ప్రార్థన చక్కగా చేయండి. ఇప్పుడు రమజాన్‌లో ఏర్పడిన శ్రద్ధను కొనసాగించండి. అల్లాహ్ తఆలా ఆదేశములను పాటించుచు అతని దాసుల హక్కులు కూడ చెల్లించండి. హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చెప్పినట్లు ప్రతి పీడనము నుండి దూరముండండి. అన్ని రకాల వివాదములు, జగడముల నుండి దూరముండండి. తమ ప్రవర్తనలను మెరుగుపరచుకోండి. ఎంతటి ఉన్నతమైన ప్రవర్తనలు కలిగివుండవలెననగా అహ్మది, అహ్మదియేతరులలో స్పష్టమైన వ్యత్యాసము కనిపించవలెను. ఎల్లప్పుడు సత్యమును పాటించండి. అన్ని రకాల పుణ్యములను చేయుట ముఖ్యము. దీనినే నిజమైన విధేయత అందురు. దీనినే అల్లాహ్ తఆలా ఆదేశించెను. గత 111 సం॥ల నుండి అహ్మదియ్య ఖిలాఫత్ ఈ విషయములనే ఆదేశించుచున్నది. అల్లాహ్ తఆలా, అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అడుగుజాడలలో నడుచుచు శాసనము, సున్నత్ ప్రకారమే ఆదేశములు ఇవ్వబడుచున్నవి, ఇవ్వబడునని గుర్తుంచుకోగలరు. విధేయత వహించినచో సన్మార్గము పొందగలరు. లేనిచో మోక్షము పొందుటకు దారి లభించదు.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఖిలాఫత్ శుభముతో ప్రయోజనము పొందగోరినచో తమ ప్రార్థనలను రక్షించుకొనుట మాత్రమే అనివార్యము కాదు, ప్రాపంచిక కోరికల అన్యారాధన నుండి కూడ దూరముండుట చాలా ముఖ్యము. వర్తమాన ఖలీఫా పట్ల సంపూర్ణ విధేయత కూడ అనివార్యమే. లేనిచో అవిధేయులలో చేరిపోవుదురు. హ్రజల్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం చెప్పినట్లు బైఅత్ నుండి బయటికి వెళ్ళిపోయినట్లగును. అల్లాహ్ తఆలా కరుణను ఆకర్షింటకు తమ స్థితులను మెరుగుపరచుకోవలసిన అవసరమున్నది. అల్లాహ్ తఆలా కరుణించి మనందరిని తమ కరుణ, దయామయ నీడలో చేర్చుకున్నప్పుడు శత్రువుల ప్రతి కుట్ర తిరిగి వారిపైనే పడును. తద్వారా వారు తమ దుర్భర అంతమునకు చేరుదురు. ఇన్‌షాఅల్లాహ్. హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం పరమపదించిన తర్వాత ప్రతి ఒక్కరికి ఆందోళన కలిగించుచున్న పరిస్థితుల దరిమిలా ఖిలాఫత్ ఎలా శాంతి అందించెనని తెలుపే కొన్ని విషయములను నేను హ్రజత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు ఆధారంగా తెలుపుతాను.

వారిట్లనిరి. ఆఁహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందినప్పుడు అనుచరుల స్థితి ఎట్లుండెనో అలాగే హ్రజల్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం మృతి చెందినప్పుడు జమాఅత్ స్థితి యుండెను. ఇంకా ఇప్పుడే హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం మృతి చెందరని మేమందరము భావించేవారము. దీని కారణమేమనగా హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం అస్తమించినప్పుడు ఏమగునోనని మేము ఒక్క నిమిషం కొరకు కూడ ఆలోచించలేదు. హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మా ముందు మృతి చెందరనే ఆలోనచ మాకుండెను. కావున నిజంగానే వారు మృతి చెందినప్పుడు మేము జీర్ణించుకోలేక పోయాము. ఇంకా వారిట్లు వ్రాసిరి. హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం పార్థివ దేహం ఖాదియాన్ తీసుకొచ్చినప్పుడు దానిని తోటలోని ఒక గృహములో పెట్టబడెను. అప్పుడు బహుశా 8 లేదా 9 గం॥ల సమయము కావచ్చును. ఖ్వాజా కమాలుద్దీన్ గారు తోటకు వచ్చిరి. నన్ను ఒక ప్రక్కకు తీసుకొని ఇట్లనిరి. హ్రజత్ గారు మృతి చెందిన తర్వాత ఇప్పుడు ఏమగునో ఏమైనా ఆలోచించినావా? నేనిట్లంటిని. ఏదో జరగవలెను. కాని ఏమి జరగాలో దీని గురించి నేను ఏమియును చెప్పలేను. అప్పుడు వారిట్లనిరి. నా దృష్టిలో హ్రజత్ మౌల్వీ గారు అనగా హ్రజత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ బైఅత్ మనందరము చేయవలెను. తుదకు జమాఅత్ మొత్తం ఏకగ్రీవంగా హ్రజత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్‌ను మీరు సభ్యులతో బైఅత్ స్వీకరించగలరని మనవి చేసెను. అప్పుడు తోటలో అందరు సమావేశమైరి. హ్రజత్ ఖలీఫా అవ్వల్ ప్రసంగించుచు ఇట్లనిరి. నాకు ఇమామత్ కోరిక లేదు. మరొకరి బైఅత్ చేయగలరని నేను ఆశించుచున్నాను. కాని ఈ పదవికి మీరే సమర్థులని మేమందరం ఏకగ్రీవంగా వేడుకొంటిమి. కావున అందరు వారి బైఅత్ చేసిరి. హుజూరె అన్వర్ ఇట్లనిరి. కొన్ని కథనముల ప్రకారము అల్‌వసియ్యత్ పత్రిక మేరకు అందరం ఒక విధేయతార్హుడైన ఇమామ్‌ను ఎన్నుకోవాలని, ఇందుకు హ్రజత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ పేరును సూచించుచు కూడ ఖ్వాజా గారు ఒక కరపత్రము ముద్రించిరి. వీరు హ్రజత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్

బైఅత్ మాత్రము చేసిరి. కాని మనసులో ఖిలాఫత్ విధేయత పట్ల స్వచ్ఛమైన స్ఫూర్తి లేకుండెను. కనుక అన్జుమన్‌కు ఖిలాఫత్ కంటే ఎక్కువ అధికారాలు కలిగేటట్లు తరచుగా ఆలోచించేవారు. తద్వారా అన్జుమన్ ద్వారా సర్వాధికారాలు కైవసం చేసుకోవాలని భావించేవారు. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా ఇన్‌హు ఇట్లనిరి. బైఅత్ తర్వాత ఇంకా 15,20 రోజులు గడవకముందే ఒక రోజు మౌల్వీ ముహమ్మద్ అలీ గారు నాతో కలిసి మన సంస్థ వ్యవస్థ ఎలా కొనసాగునని ఏమైనా ఆలోచించినావా అని నన్ను అడిగిరి. నేనిట్లంటిని. దీని గురించి ఇప్పుడు ఆలోచించుటకు ఏమున్నది. మనము హజ్రత్ మౌల్వీ గారి బైఅత్ చేసినాము. బదులుగా వారిట్లనిరి. అదొక భక్తికి సంబంధించిన విషయము. కాని సంస్థ వ్యవస్థ ఎలా కొనసాగును? నేనిట్లంటిని. ఇప్పుడీ విషయము ఆలోచించాల్సిన అవసరమే లేదు. ఎందుకనగా మనము ఒక వ్యక్తి బైఅత్ చేసినప్పుడు ఈ సంస్థను ఎలా నడిపించాలో అతనికే బాగా తెలియును. ఇందులో జోక్యము చేసుకోవాల్సిన అవసరం లేనే లేదు. బదులుగా వారు మౌనము పాటించిరి. కాని ఇది ఆలోచించాల్సిన విషయమేనని అనిరి. అనగా వారికి సంతృప్తి కలుగలేదు. ఈ విషయములో వారి అంతర్గత స్థితి తెలుస్తున్నది. అనగా హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ బైఅత్ కూడ ఏదో స్వార్థము చేసిరి. అందుకే వారి హృదయములో శాంతి కలుగలేదు. వారు సంపూర్ణ విధేయత వహించుటకు సిద్ధముగా లేకుండిరి. ఈ ఆధ్యాత్మిక వ్యవస్థను కూడ వారు ప్రాపంచికపరంగా నడపదలచిరి. అనంతరం ఫలితము కూడ వారు చూచిరి. వీరు సిద్ధము చేసుకున్న వ్యవస్థ ప్రకారము వీరి వెంట అతి కొద్ది మంది మాత్రమే అప్పుడున్నారు. ఖిలాఫత్ వ్యవస్థ నీడన కొనసాగుచున్న జమాఅత్ నేడు అల్లాహ్ తఆలా కృపానుసారము 2012 దేశములలో స్థిరపడినది.

అల్లాహ్ తఆలా ఖిలాఫత్‌తో ముడిపడి వున్న జమాఅత్ అభివృద్ధి చెందుచున్నది. జమాఅత్ శాఖలు పెరుగుచున్నవి. ప్రపంచములో సుదూర దేశములలో యున్నటువంటి ప్రజలు కూడ ఖిలాఫత్‌తో విశ్వసనీయ సంబంధము కలిగివున్నారు. ఇందులో ముందడుగు వేయుచున్నారు. ఖిలాఫత్‌తో సంబంధమున్న వారికి అల్లాహ్ తఆలా మార్గదర్శనం కూడ చేయుచున్నాడు, వారిని ఖిలాఫత్ వైపు కూడ తీసుకొస్తున్నాడు.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. గత ఖుత్బాలో ఒక విషయము ప్రస్తావించుట నేను మరచిపోతిని. ఈ మస్జిద్‌నకు శంకుస్థాపన జరిగినప్పుడు నేను కెనడా పర్యటనలో యుంటిని. ఒక ఇటుకపై నాతో దుఆ చేయించి తీసుకొంటిరి. 10 అక్టోబర్ 2016వ తేదీన దుఆలతో కీ॥ శే॥ గౌ॥ ఉస్మాన్ చీనీ గారు ఈ మస్జిద్‌నకు శంకుస్థాపన చేసిరి. ఈ విధంగా అల్లాహ్ తఆలా కృపానుసారము ఈ మస్జిద్‌లో చీనీ జాతి భాగము కూడ యున్నదని మనము అనుకోవచ్చును. కావున చైనాలో కూడ త్వరలో ఇస్లాం వ్యాప్తికి అల్లాహ్ తఆలా అనుగ్రహించాలని మనము దుఆ చేయవలెను. చైనాలో ఏదో ఒక విధంగా ఇస్లాం అహ్మదియ్యత్ సందేశము వ్యాపించాలని గౌ॥ ఉస్మాన్ చీనీ గారు ఎల్లప్పుడు ఆందోళన చెందేవారు. వారి స్థాయి అంతస్థులు పెరగాలని మనము దుఆ చేయడంతో పాటు చైనాతో పాటు ప్రపంచములోని ప్రతి దేశములో కూడ అహ్మదియ్యత్, నిజమైన ఇస్లాం వ్యాపించుటకు చాలా దుఆలు చేయవలెను. అల్లాహ్ తఆలా ఇందుకు మనందరిని అనుగ్రహించుగాక!

☆☆☆

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

To,

........................................................................

........................................................................

........................................................................